జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 13 | జూన్ | 2025 ◆ పేజీలు : 6



## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి



- బాధిత కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని సూచన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గుజరాత్ లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమాన ప్రమాద ఘటన గురువారం చోటు చేసుకోగా..ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు అంతా క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని..బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని సూచించారు. కేంద్ర పౌర విమానయానం శాఖ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం...
# ప్రతి ఒక్కరి బాధ్యత

- చేసిన పనులు జీవితకాలం స్థిరంగా ఉండాలి
- నగరంలోని అర్హులైన నిరు పేదలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ

మిగతా 2 లో...



## ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



- పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- పాఠశాలకు ఆకర్షణీయమైన బొమ్మలతో వాల్ పెయింట్ వేయించాలి
- రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని,

2 లో...

- తొలి రోజు పాఠశాలలో అపరిశుభ్రత.
- మీ పిల్లలు ఉంటే ఇలానే ఉంచుతారా..
- ఉపాధ్యాయులను నిలదీసిన పేరెంట్స్



# కంపు కొడుతుంది.. సారూ..!



ఒక పక్క విద్యార్థులు ప్రవేట్ పాఠశాల బాట పడుతుంటే...ఎలాగైన ప్రభుత్వ బడులను బ్రతికించుకోవాలని...వివిధ పధకాలతో ప్రచారం చేస్తున్న పాఠశాలల ఉపాధ్యాయులు...కానీ ఇక్కడి ఉపాధ్యాయుల తీరు తో వచ్చిన విద్యార్థులను వెంట తీసుకుని వెళ్తున్నారు..కనీసం తొలి రోజు పాఠశాల ను బాగు చేసుకోవటం రాకపోవటంతో తల్లిదండ్రులు నిలదీశారు...జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

2 లో..

◆ నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

## కంపు కొడుతుంది సారూ..!

**నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి :** ఒక పక్క విద్యార్థులు ప్రవేట్ పాఠశాల బాట పడుతుంటే... ఎలాగైన ప్రభుత్వ బడులను బ్రతికించుకోవాలని...వివిధ పధకాలతో ప్రచారం చేస్తున్న పాఠశాలల ఉపాధ్యా యులు... కానీ ఇక్కడి ఉపాధ్యా యుల తీరు తో వచ్చిన విద్యార్థు లను వెంట తీసుకుని వెళ్తున్నారు.. కనీసం తొలి రోజు పాఠశాల ను బాగు చేసుకోవటం రాకపోవటంతో తల్లిదండ్రులు నిల దీశారు.. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం జిల్లా పరిషత్' .పాఠశాల గురువారం ప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయుల తీరు పై తల్లిదండ్రులు మండిపడ్డారు. పాఠశాల పరిశుభ్రత పూర్తిగా మాయమైంది. మరుగుదొడ్లు, టాయిలెట్స్ కంపు కొడుతున్నాయి. ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంది. విద్యార్థులకు ఇవ్వాల్సిన ప్లేట్స్ మరుగుదొడ్డి వద్ద పడేశారు. గ్రామానికి చెందిన నేలకొండపల్లి సోసైటీ డైరెక్టర్ తీగ రమణయ్య తో పాటు మరి కొంత మంది వారి పిల్లలను బడిలో చేర్పించేందుకు వెళ్లారు. కానీ అక్కడ పారిశుద్ధ్యం ను చూసి ఖంగుతిన్నారు. మీ పిల్లలు పాఠశాలలో ఉంటే ఇలానే ఉంచుతారా అని నిలదీశారు. టాయిలెట్స్ వైపు చూడకుండానే దుర్గంధం వెదజల్లుతుంది. ముక్కు మూసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుల తీరు పైజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేరెంట్స్ తీగ రమణయ్య తెలిపారు. ఈ విషయం పై స్థానిక ప్రధానోపాధ్యాయుడు ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

## ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**బోనకల్, జూన్12,(ప్రజాజ్యోతి):** ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గత మూడు రోజులుగా అనగా 10, 11 మరియు 12 వ తేదీలలో చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా మొదటి రోజు యుక్త వయసు బాల బాలికలతో క్రై సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల సంఘాలలో బాల కార్మిక వ్యవస్థ, దాని పర్యవసనాలు మరియు వాటిని ఎదుర్కొనే పద్ధతుల గురించి పిల్లల చేత అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. రెండవ రోజు అదే బాలల సంఘ సభ్యులతో వారి గ్రామాలలో బాల కార్మికులు ఉండే హాట్ స్పాట్లను గుర్తించే విధంగా డ్రాయింగ్ లు వేయించి పిల్లల్లో అవగాహన కల్పించారు. వీటితోపాటు తల్లిదండ్రుల సమూహాలలో ఈ బాల కార్మిక వ్యవస్థ గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మూడవ రోజు అనగా జూన్ 12 వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ రూపొందించిన గోడ పత్రికను మండల రెవెన్యూ అధికారి రమాదేవి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. వెంకన్న ఆవిష్కరించారు.బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోవిందాపురం ఎల్, ముష్టికుంట్ల, ఆళ్ళపాడు, కలకోట, బోనకల్ గ్రామాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఆయా గ్రామాల టీచర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులతో "పిల్లలు బడిలో – పెద్దలు పనిలో", "పిల్లల చేతులు ఉన్నది పలక బలపం పట్టడానికి" అంటూ ప్లకార్డులు చేతబట్టి ఆయా గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. బోనకల్లు లో నిర్వహించిన ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, లేబర్ ఆఫీసర్ చందర్ రావు, హెడ్మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు లక్ష్మి తిరుపతమ్మ, క్రై సంస్థ బాధ్యులు కే విజయ్ కుమార్, కరుణ, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, ఉషా, కార్తీక్, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బోనకల్ లో ఉన్న అన్ని షాపులలో పోలీస్ డిపార్ట్మెంట్, లేబర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో క్రై సంస్థ బాధ్యులు రెస్క్యూ నిర్వహించి షాపుల యజమానులకు 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని అలా పెట్టుకుంటే చట్టపరంగా జరిమానా మరియు శిక్షలు విధింపబడతాయని అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఏ. రామ్ చందర్ తో పాటు క్రై సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం...

# ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)



పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ★ ప్రజల సహకారం వల్ల ఖమ్మం నగరం పరిశుభ్రంగా ఉంటుందని, ఈ సహకారం మరింత కొనసాగించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగరం ప్రజలకు మాత్రమే చెందుతుందని, కలెక్టర్, ఉన్నతాధికారులు, మంత్రులు మారుతూ ఉంటారని, ప్రజలు మాత్రం తరతరాలుగా జీవితకాలం ఇక్కడే నివసించాలి కాబట్టి మనమంతా మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.నగరంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చని చెట్లు ఉండేలా చూడాలని, వీలైన చోట మొక్కలు నాటడం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. నగరంలో గుడిసెల్లో ఉంటూ అర్హులైన కటిక నిరు పేదలందరికీ మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. మురికి కాల్వల వెంబడి బతకాల్సిన అవసరం ప్రజలకు లేదని, భూమిలేని నిరు పేదలకు ప్రభుత్వ భూములలో కాలనీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.గతంలో వైయస్సార్ కాలని వద్ద పట్టాలు ఇస్తే కొంతమంది వెళ్లమని చెప్పారని, నేడు అదే ప్రాంతం అభివృద్ధి చెంది మల్టీప్లెక్స్ లు కూడా వస్తున్నాయని అన్నారు. బైపాస్ రోడ్డు వేసే సమయంలో ఇక్కడ ఎవరు లేరు ఎందుకు అని విమర్శించారని నేడు ఆ రోడ్డు సరిపోవడం లేదని అన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పాలకుల బాధ్యతని అన్నారు. డివిజన్ లో ఉన్న ప్రజలు జరుగుతున్న అభివృద్ధి పనులు సక్రమంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు. ఖమ్మం నగరానికి వచ్చే సంవత్సరం మరో 200 నుంచి 300 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో ★నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 5వ డివిజన్ లో గతంలో కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించాలని అన్నారు.సిసి డ్రైన్ ల మీద ర్యాంపు నిర్మాణం చేయవద్దని, ఎటువంటి ఆక్రమణలు జరగవద్దు అని అన్నారు.రాబోయే వర్షా కాలంలో మురుగునీరు పొంగి పొర్లకుండా 30 మంది పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్, జేసిబితో ప్రతి డివిజన్ లో డ్రైయిన్ శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ప్రజలకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.కార్పొరేషన్లు, ఎస్సీ కాలనీలు, కొత్తగా విలీనమైన ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులు చాలా కీలకమని, వీటిని నాణ్యతతో నిర్మించుకునేలా ప్రజలు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీఓ నరసింహారావు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య





(మొదటి పేజీ తరువాయి...)

కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాధపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి , అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు డివిజన్లను పరిశీలించిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో పర్యటించిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నగరాన్ని శుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా అవ్వాలని చెప్తూ కాలువలు శుభ్రపరచుట, బుష్ కట్టింగ్, ఓపెన్ ప్లాట్ క్లీనింగ్, మరియు దోమల నివారణ చర్యలు చేపట్టాలన్న శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చి. ముఖ్యంగా ప్రజలు నివసించే ప్రాంతాల్లో దోమల పెరుగుదల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడ నీరు నిలిచే అవకాశమున్నా వెంటనే తొలగించాలని . ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే విజ్ఞప్తి చేస్తూ. ఎక్కడ నీరు ఆగేలా ఉన్నా అక్కడ దోమల చేరకుం డా చర్యలు చేపట్టాలని 5,6, 56, 60 డివిజన్లలో ప్రత్యేకంగా 20 మంది వర్కర్లతో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి ఈ బృందాలకు ఒక ట్రాక్టర్, ఒక జెసిపి అవసరమైన పరికరాన్ని అందించి. కాలువల పూడిక తీయడం, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదా రాన్ని తొలగించడం వంటి పనులు చేపట్టడం జరుగుతుంది.కార్యక్రమా న్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడంలో ఎటువంటి అలసత్వం తగదని, తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సానిటరీ సూప ర్వైజ ర్, సానిటరీ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ ము నిసిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

- విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ



**నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని భూక్య సీతా నాయక్ సూచించారు మండలం లోని మంగాపురం తండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతా నాయక్, గోబ్రియా, తేజావత్ కోటేశ్వరావు, దీరావత్ బాలాజీ,గ్రామ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం సొసైటీ అధ్యక్షురాలుగా తాటి ఈశ్వరి

**సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కిష్టారం సొసైటీ అధ్యక్షురాలుగా యాతాలకుంట గ్రామానికి చెందిన తాటి ఈశ్వరి ని గురువారం సొసైటీ డైరెక్టర్లు ఎన్నుకోవడం జరిగింది. ఇంతకుముందు పిఎసిఎస్ చైర్మన్ గా ఉన్న మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల మరణించడం జరిగింది . ప్రస్తుతం పిఎసిఎస్ కిష్టారం వైస్ చైర్మన్ గా ఉన్న తాటి ఈశ్వరి అధ్యక్షురాలుగా సొసైటీ డైరెక్టర్లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా మామిళ్ళపల్లి కృష్ణయ్య అకస్మిక మరణం కి సంతాపం తెలియజేశారు. తర్వాత సొసైటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తాటి ఈశ్వరి నీ కిష్టారం పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరుకుల్ల అప్పారావు, జేష్ఠ అప్పారావు, పల్లె రామకృష్ణ, యాతాలకుంట మాజీ సర్పంచ్ తాటి మోహనరావు,మాజీ ఉపసర్పంచ్ వెచ్చ రాంప్రసాద్, సొసైటీ డైరెక్టర్ చింతాల లక్ష్మీనారాయణ, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మిగతా డైరెక్టర్లు తమ్మిన రవి, తుర్స భాను, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో పోస్ట్ మాస్టర్ మృతి

- నివాళులర్పించిన పలువురు



**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ పోస్ట్మాస్టర్ తాత అచ్చారావు (60) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. సుదీర్ఘకాలంగా పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న అచ్చారావుకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతి వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావులు అచ్చా రావు భౌతికయాన్ని సందర్శించి భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని పోస్ట్ ఆఫీస్ లలో పనిచేస్తున్న పలువురు మాస్టర్లు, సిబ్బంది భౌతికాయాన్ని సందర్శించించి నివాళులర్పించారు. మృతుడు అచ్చా రావుకు భార్య , కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భార్య మృతి పలువురు నివాళులు





**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని గేటు రేలకాయపల్లి మాజీ సర్పంచ్ భానోతు సక్రాం నాయక్ సతీమణి సరోజ అనారోగ్యంతో గురువారం మృతి చెందినది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు సరోజ మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## మృతుల కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి :** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను స్థానిక నాయకులు అందించారు. మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.. మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు,మాజీ సర్పంచ్లు పెంటమళ్ల పుల్లమ్మ, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, బొందయ్య. కొమ్మినేని పుష్పావతి, మేకల వెంకటేశ్వర్లు, పాకనాటి కన్నారెడ్డి, వడ్లమూడి నర్సయ్య ,కొమ్మినేని విజయ్బాబు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు



**నేలకొండపల్లి, జూన్ 12ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి కె. రవిబాబు సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్య ను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీయూపీఎస్ మధారం పాఠశాల పునఃప్రారంబం



**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల గతంలో విద్యార్థులు లేక మూసి వేయడం జరిగింది. గురువారం 2025– 26 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా గ్రామస్తులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు అధిక సంఖ్యలో పాఠశాలలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు, బెల్ట్లు, టైలు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పాపలాల్ , ఉపాధ్యాయుడు చాగంటి నాగేశ్వరరావు, పాఠ శాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి వా సం విజయ్ కుమార్ తాల్లూరి రాంబాబు , గుర్రం కిట్టు, నిధిగొండ వెంకన్న పాల్గొన్నారు.

# ఒకేసారి రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స

- హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాందీ పలికింది . ఖమ్మం జిల్లాలోని ఎన్కూరు ప్రాంతానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ (OA), రుమటాయిడ్ ఆర్థరైటిస్ (RA) లతో బాధపడుతోంది . చాలాకాలంగా ఆమెకు అడుగు తీసి అడుగు వేయడం కూడా కష్టతరమైపోయింది . కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది . నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట , యశోదా ఆసుపత్రి వైద్య బృందం ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ సరికొత్త జీవితాన్ని ప్రసాదించింది . తుమ్మ నాగమణి తీవ్రమైన మోకాలి నొప్పి , నడవడంలో తీవ్రస్థాయి ఇబ్బందులు , మోకాళ్ల జాయింట్లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రిలో చేరారు . వీటివల్ల ఆమె పూర్తిగా మంచానికే అంకితమైన పరిస్థితి . విస్తృతమైన వైద్య పరీక్షలు , క్లినికల్ మూల్యాంకనం , మరియు రేడియాలజికల్ పరిశీలనల అనంతరం , ఆమెకు ఎండ్–స్టేజ్ ఆస్టియోఆర్థరైటిస్ ఉందని వైద్యులు నిర్ధారించారు . దీనికి తోడు ఆస్టియో పోరోసిస్ , అంతకు ముందు చేసిన కుడి మోకాలిచిప్ప మార్పిడి (TKR) ఆమె పరిస్థితిని మరింత దిగజార్చాయి . హైదరాబాద్ మలక్ పేట్ , యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం , సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం నాయకత్వంలో జనవరి 25, 2025న రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స (TKR) చేసింది . అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు , క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి చికిత్స (ఫిజియోథెరపీ) కారణంగా , తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యింది . ఆమె అతి తక్కువ సమయంలోనే తిరిగి చక్కగా నడవగలిగారు . కేవలం మూడు రోజుల్లో రోగి పూర్వస్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారు . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస్ చిదుర తెలిపారు . నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు , అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు మరో చక్కటి ఉదాహరణ . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర లు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు .

## ప్రత్యామ్నాయ స్థలంలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ స్మశాన వాటికను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ వద్ద ఉన్న డాడీ లంబాడ స్మశాన వాటికను అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వరదల నుండి రక్షణ కోసం నిర్మించే కరకట్ట డిజైన్ లో ఎటువంటి మార్పులు, తగ్గించడం అవసరం లేదని అన్నారు. సర్వే నెంబర్ 156, 167 లో ఉన్న 30 గుంటల పట్టా భూమిలో ప్రస్తుతం స్మశాన వాటిక ఉందని, కరకట్ట నిర్మాణంలో శ్మశాన వాటిక భూమి కొంత మేరకు కోల్పోతున్నందున, క్రొత్తగా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసి అక్కడ రోడ్డు, కాంపౌండ్ వాల్, ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి వారం రోజులలో అనుకూలమైన స్థలం ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ఎంపీడివో కుమార్ సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాజు మల్లాయిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేసిన ఎంపీఓ

**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు మండల పంచాయతీ అధికారి ఎం. రవీంద్ర ప్రసాద్ ముగ్గులు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ ప్రభుత్వం నియం నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలి, ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇచ్చు ఉచిత ఉసిక కూపనులను సద్వినియోగం చేసుకోవాలి, ప్రభుత్వం వారీ కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకోవాలి కొలతలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపట్టినచో ఆ ఇంటికి బిల్లు చెల్లించడం జరగదు, ప్రభుత్వం పెట్టిన గడువు లోపే ఇల్లు నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. ఇంటి నిర్మాణాలపై లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగేందర్ , పంచాయతీ కార్యదర్శి . గ్రామ పెద్దలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. సమయపాలన పాటించి డ్యూటీకి రావాలని, వర్షాకాల సీజన్ ప్రారంభమైంది, గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కార్యదర్శికి పలు సూచనలు ఇచ్చారు.



## మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు బేష్

- మండల ప్రత్యేక అధికారి సునీత




**కల్లూరు జూన్12(ప్రజా జ్యోతి)** మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల పనితీరు భేష్ అని కల్లూరు మండల ప్రత్యేక అధికారి సునీత అన్నారు. గురువారం ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని కల్లూరు 7, 10,12, శ్రీరామపురం, తిరువూరు క్రాస్ రోడ్ అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించిన అనంతరం సునీత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాల పనితీరు పర్యవేక్షిస్తు న్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు అందుతున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో విద్యాబోధన, చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులందరూ గమనించి 30 నెలలు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఐసిడిఎస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ బాగుందని, గర్భిణీ,బాలింతలకు తీసుకోవాల్సిన వ్యాధి నిరోధక టీకాలు,పోషక విలువలు కలిగిన ఆహారం పాటించవలసిన పరిశుభ్రత గురించి అంగన్వాడి టీచర్లు వివరిస్తూ విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో ఐసిడిఎస్ సిబ్బంది పనిచేసి మహిళ శిశు సంక్షేమ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏ సి డి పి ఓ, రత్తమ్మ, సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత,భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు


- పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ వెంగల్ రావు వర్ధంతి వేడుకలను పట్టణంలోని జేవియర్ పార్కులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్య స్థాయి నుంచి రాష్ట్రాన్ని పరిపాలించే స్థాయికి ఎదిగిన మహనీయుడని, ఆయన ఎన్నో పదవులు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లా పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎంతో అభివృద్ధి చేశారని, పోలీస్ వ్యవస్థ పై ప్రత్యేక చట్టం తీసుకొచ్చి అమలు చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో మన జిల్లాలో ఉండటం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,శివ వేణు,కమల్ పాషా,రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ, యూనిస్, చారి,గఫార్,రామారావు, షరీఫ్, కాంగ్రెస్ నాయకులు, జలగం అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గురువారం పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ వాస్తవ్యులు గుర్రం.గోపాల్ రెడ్డి,కావ్య కుమార్తె గుర్రం.జ్యోష్ణరెడ్డి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం మారెమ్మ తల్లి దేవాలయం, అమ్మ ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారి జ్యోష్ణ రెడ్డి ని నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నరు.



# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక గురువారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నగరంలో జరుగు తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, వరద నీటి కాల్వ, రోడ్డు వెడల్పు పనుల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వ ర రావు వరద కాలువ వైడనింగ్ పనులు సి.ఆర్.జి. టవర్స్ దగ్గర పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లకారం చెరువు, అల్లిపు రం రోడ్డు గంగమ్మ తల్లి టెంపుల్ వద్ద కూడా కాల్వ పనులను మంత్రి తనిఖీ చేశారు. గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కాల్వ ఆక్రమణ జరిగిందని వచ్చిన ఫిర్యాదుకు మంత్రి స్పందిస్తూ రెవెన్యూ అధికారులు టోపో మ్యాప్ ప్రకారం ఆక్రమణలను చెక్ చేయాలని మంత్రి ఆదేశించా రు.అనంతరం రైల్వే స్టేషన్ లో జరుగు తున్న రోడ్డు విస్తరణ పను లను మంత్రి పరిశీలించి, రోడ్డు విస్తర ణలో దుకా ణాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఆదే శించారు.ఈ పర్యటనలో మంత్రి వెం ట ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, సంబంధిత అధికారులు, కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పాఠశాలలు

- విద్యార్థులకు స్వాగతం పలికిన మండల అధికారులు
- దాతలను అభినందించిన అధికారులు



**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి :**సింగరేణి మండలం లో గల ప్రభుత్వ పాఠశాలలు గురువారం ప్రారంభమైనాయి. అందులో భాగంగా మండల కేంద్రమైన కారేపల్లి లో గల పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్ కె. నవీన్ బాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సురేందర సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, ఏపిఎం, పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికి టై బెల్టులు కావాలని ఒక సూచన చేశారు. ఆ సూచనకు స్పందించిన కారేపల్లికి చెందిన అడ్వకేట్ మహమ్మద్ నజీర్ పాషా, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మేదరి టోనీ, జిల్లా వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ లు విద్యార్థులకు టై , బెల్టులు కొనటానికి 15000 రూపాయలు విరాళాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. శ్యాం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్ పాఠశాల సిబ్బంది, ఐకెపి సీసీలు లు సొందు మియా, చైతన్య , మహిళా సంఘ సభ్యురాలు, ప్రజా ప్రతినిధులు మేధరి టోనీ, సురేంద్ర మనియార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మైనార్టీ సెల్ నాయకులు తాజుద్దీన్, సిపిఎం ప్రధాన కార్యదర్శి కే.నరేంద్ర ,నాయకులు రవి, మత్రు, స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికైన క్రీడాకారులతో ఆర్గనైజర్లు

- ముగిసిన అండర్ 19 సెలక్షన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లోని క్రికెట్ నెట్స్ లో నిర్వహించిన అండర్ 19(బాయ్స్) క్రీడాకారుల సెలెక్షన్స్ గురువారం ముగిసినట్లు ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ చేకూరి వెంకట్ ,మసూద్ లు తెలిపారు.ఈ సెలక్షన్ లో మొత్తం 120 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.90 మందితో ఆరు టీం లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు ఒక్కో టీం 5 మ్యాచ్ లను అడనున్నట్లు తెలిపారు.ఎంపిక కార్యక్రమంలో ఫారూఖ్ పాల్గొన్నారు.

# యర్రం బాలగంగాధర్ తిలక్ ను

## అభినందించిన జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మూడువ పట్టణ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అభినందించారు. తిలక్ తనకు అప్పగించిన బాధ్యతలను వెంటనే నిర్వ ర్తించి నివేదిక సమర్పించారని దుర్గాప్రసాద్ కొనియాడారు. ఖమ్మం నగరంలో కాంగ్రెస్ సంస్థగత నిర్మాణానికి 15మందికి ప్రాంతాల వారిగా డి.సి.సి బాధ్యత లను అప్పగించింది. తిలక్ తనకు కేటాయించిన 36 46 47 48 డివిజన్లో సమావే శాలు నిర్వహించి పార్టీ శ్రేణుల సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుల ప్రతిపాదిత పేర్ల తో కూడిన నివేదికను డిసిసికి అందజేశారు. 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గూడెపు నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నివేదికలో తిలక్పేర్కొన్నారు.

# రైతు భరోసాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్



**బోనకల్,జూన్12,(ప్రజా జ్యోతి):**బోనకల్ మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ తెలిపారు,దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు 1)పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్2)ఆధార్ కార్డు జిరాక్స్3)బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ 4) దరఖాస్తు ఫారం పైన తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) కి సమర్పించాలని సూచించారు,05-06-2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్నపట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్(సీసీ ఎల్ ఏ) నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులన్నారు,గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలిపారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన బీసీ బిడ్డకు ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికలలో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు మంచి వాతావరణం లో జరుగుతున్నవి. అందులో భాగంగా ఖ మ్మం నగరంలో 36 46 47 48 డివిజన్ల ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు 3 టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రం బాలగంగాధర్ నేతృత్వంలో 36వ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డ బీసీ బిడ్డ గూడెపు నాగరాజు ని ఘనంగా సన్మానించిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగరాజు కుటుంబం యావత్తు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి అంకితమై పనిచేస్తు న్నారు. ఎన్ని బెదిరింపులు అడ్డంకులు వచ్చిన చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ జెండాను తన బుజస్కందాలపై మోస్తూ వస్తున్న బీసీ బిడ్డ గూడెపు నాగరాజు 36 వ డివిజన్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవం కావడం శుభ పరిణామం .. ఇది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి పార్లమెంటుకు పంపించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు దక్కుతున్న గౌరవం గా భావిస్తూ ఒక బీసీ బిడ్డగా గర్విస్తున్నాను అని కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు న్యాయం చేయగలరని బీసీల పక్షపాతిగా నిలవగలదని బీసీ లందరూ విశ్వసిస్తున్నారని రాబోయే రోజుల్లో బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం డాక్టర్ పద్మావతి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానవ సమాజం సం పూర్ణంగా జివించాలంటే యోగ ఒక్కటే సైరన మార్గం అని యోగ ప్రతి ఒక్క రూ విధిగా చేయాలని తెలియజేస్తూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినో త్సవంలో భాగంగా గురువారం పెవిలియన్ గ్రౌండ్ లో ఆయుష్ ఆధ్వ ర్యం లో యోగా అవగాహన నిర్వహించారు. ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీ సర్ కె. పద్మావతి ఆధ్వర్యంలో యోగా నిపుణురాలు సంధ్యారాణి చే పెవిలి యన్ గ్రౌండ్ లోని నడక సాధకులతో నేటి జబ్బులు వాని పరిష్కార మార్గ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవచ్చునో డాక్ట ర్ పద్మావతి చక్కని అవగాహన కలిగించి అనుమానాలను నివృత్తి చేశారు. ఈరోజు జరిగిన యోగ అవగాహనకార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాక ర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు రా మ నాథం,రాకం శ్యామ్ బాబు,విజయ్ కుమార్, మందా వెంకటే శ్వర్లు, మంద సుశీల,చంద్రశేఖర్,వెంకట్ ,భాస్కర్,రమా శేఖరం,పద్మ, సబితలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించాలంటు టియస్ యుటియఫ్ వినతిపత్రం



**బోనకల్,జూన్ 12, (ప్రజాజ్యోతి):** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బోనకల్ మండల విద్యా శాఖ అధికారి దామాల పుల్లయ్య కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్ లో 50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడా లని, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్స్ మంజూరు చేయాలని , అమ్మ ఆదర్శ పాఠశాల వర్క్స్ పూర్తయిన పాఠశాలలకు రావలసిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, మే నెలలో ఐదు రోజులు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఈయల్స్ మంజూరు చేయాలని, పాఠశాలలకు ఇంకను రావలసిన టెస్ట్ బుక్స్ ను సకాలంలో ఇవ్వాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు శాలరీలు ఇవ్వాలని, ఎఫ్ యల్ యన్ విధులు నిర్వహిస్తున్నఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల స్థానంలో స్కూల్ అసిస్టెంట్ అదనంగా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, ప్రశాంత్, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, జిల్లా నాయకులు సద్దా బాబు, కోశాధికారి జల్లా కోటయ్య, పి నరసింహారావు ,కే .నిర్మల, బి. సౌభాగ్యలక్ష్మి, కే .సురేష్, ఉయ్యాల .రామారావు, ఎన్ వెంకటేశ్వర్లు, సిహెచ్ కోటేశ్వరరావు, నరేంద్ర సింహ, రాణి ఉన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ



**తిరుమలాయపాలెం, జూన్ 12, ప్రజా జ్యోతి :**తిరుమలాయపాలెం మండలం కాకరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగుంట్ల మధుసూదన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం బోధిస్తున్నారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, వారానికి మూడు సార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతోపాటు ఏఐ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ ఎంపీ నామ తీవ్ర విచారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు, మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యానివ్వాలని నామ భగవంతున్ని ప్రార్థించారు.

# వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

- **కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మార్కెట్ లో అవసరమైన వసతులు**
- **పాత బస్టాండ్ వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక వ్యాపారులు, కొనుగోలుదారులకు అనుగుణంగా సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణంను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్నవీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ కు కావాల్సిన అదనపు వసతులు, జరుగుతున్న నిర్మాణ పనులపై కలెక్టర్ పలు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల ప్రాంగణంలో కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు కల్పించాలని తెలిపారు. మార్కెట్ బయట ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను మరొక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రస్తుతం బయట ఉన్న టాయిలెట్స్ తీసివేసి, రోడ్డు నుంచి మార్కెట్ లోపలికి అందంగా ఉండేలా చిన్న ఎత్తులో గోడ నిర్మించాలని, ఆ గోడకు గ్రిల్స్ ఏర్పాటు చేసి, పార్కింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పబ్లిక్ టాయిలెట్స్ షిఫ్టింగ్ పనులు వారం రోజులలో, మరో రెండు వారాలలో గోడ నిర్మాణం పనులు పూర్తిచేయాలని అన్నారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ లో ఏర్పాటు చేస్తున్న షెడ్ ల నిర్మాణం, మార్కెట్ లోపల స్త్రీ, పురుషులకు వేరు వేరుగా నిర్మిస్తున్న టాయిలెట్ నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మార్కెట్ లో ఉన్న వ్యాపారస్తులకు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే విధంగా ఆర్థిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**
- **జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఈ నెల 14న జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

## బాల కార్మికుల దినోత్సవ సందర్భంగా పేద ప్రజలతో అవగాహన సదస్సు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను మేరకు కొర్లపాటి అన్నపూర్ణ ఆధ్వర్యంలో బాల కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని ఎనిమిదవ డివిజన్ లో గల ఎన్ఎస్పి కాలువ పక్కన నివసిస్తున్న ఏరియా లో అవగాహన సదస్సు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు కు ఖమ్మం జిల్లా జడ్జి అయినటువంటి జడ్జి కెవి చంద్రశేఖర రావు మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన గురించి చదువుకోవడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. చదువును ఉపయోగించుకొని ఆర్థికంగా సామాజికంగా ఎలా ఎదగాలి అనే విషయాన్ని తల్లిదండ్రులకు మరియు బాల బాలికలకు మోటివేషన్ చేయడం జరిగింది. ప్రతి పిల్లవాడు అంగన్వాడి స్కూల్ కి లేదా ప్రైమరీ స్కూల్ కి కంపల్సరిగా వెళ్లి చదువుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు అదే విధంగా జిల్లా లేబర్ ఆఫీసర్ గారు పాల్గొని లేబర్ ఇన్సూరెన్స్ కార్డు గురించి అవగాహన కల్పించడం జరిగింది చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ చైల్డ్ కేర్ గురించి కూడా వివరించడం జరిగింది జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ కె వి చంద్రశేఖర రావు డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి డిప్యూటీ వెల్ఫేర్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ విష్ణు వందన పారా లీగల్ వాలంటీర్ కొర్లపాటి అన్నపూర్ణ ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు న్యాయవాది నరేంద్ర స్వరూప్ సామాజిక సేవకురాలు ఉమ్మనేని సేవ ఫౌండేషన్ ఫౌండర్ దామా స్వరూప మరియు డిస్టిక్ టెలికాం డైరెక్టర్ ఉమ్మనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని రైతాంగంకు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నాయి

- **పత్తి రైతులు తొందరపడి విత్తనాలు వితుకోవద్దు జిల్లాలో 6.61 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు సిద్ధం.**
- **ఖరీఫ్ లక్ష్యం....6.10 లక్షల ఎకరాలు సాగు . జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య.**



**నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి :**జిల్లా లోని రైతాంగం కు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి. పుల్లయ్య పేర్కోన్నారు. మండలం లోని రామచంద్రాపురం, పైనంపల్లి, నాచేపల్లి, అప్పలనరసింహాపురం లో సొసైటీలను, మంగాపురంతండా లో ఎరువుల దుకాణం ను గురువారం తనీఖీ చేశారు. స్టాక్ న్ను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు...జిల్లాలోని రైతులకు జూన్ మాసం కు సంబంధించిన ఎరువులు 25 వేల మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎరువుల విక్రయాలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కుత్రిమ కోరత సృష్టించినా...అధిక ధరలకు విక్రయించిన డీలర్ల పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా లోని పత్తి రైతులు ప్రస్తుతం విత్తనాలు నాటటం సరైన సమయం కాదని అన్నారు.రైతాంగం కు సరిపడా 6.61 లక్షల పత్తి విత్తనాల ఫ్యాకెట్ల ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తెలియని వ్యక్తుల నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కల్తీ విత్తనాలు విక్రయించినా..నిబంధనలు ఉల్లంఘించిన... గ్రామాలలోకి వచ్చి విత్తనాలు విక్రయించే వారి పై తమకు సమాచారం అందించాలని కోరారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయిస్తామని అన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 6.10 లక్షల ఎకరాలు సాగు లక్ష్యం ఖరారు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఫెర్టిలైజర్స్ డీలర్ ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.